జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 6-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 302 పేజీలు: 4 వెల : రూ.7



# వన్యప్రాణుల.. వేట



* నాటుబాంబులతో ఎర వేసి చంపుతున్న వేటగాళ్లు
* అడవుల్లో ఇటీవల పెరిగిన కార్చిచ్చు
* వనాల నుంచి జనాల్లోకి వచ్చి మూగజీవులు మృత్యువాత
* నిద్దరోడుతున్న అటవీశాఖాధికారులు
* సారవకోట అటవీ డివిజన్‌లో 19 నాటుబాంబులు స్వాధీనం
* గుర్తు తెలియని వ్యక్తుల సమాచారం మేరకు పట్టుకున్న అటవీ అధికారులు
* టింబర్ డిపోల్లో గుట్టలుగుట్టలుగా విలువైన కలప
* ఓ డిపోకు చెందిన యజమాని భవనంలో కొందరు అటవీ సిబ్బంది నివాసం

శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 5 (వార్త): ఉమ్మడి జిల్లాలో విస్తారంగా అడవులు ఉన్నాయి. సీతంపేట, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట ప్రాంతాల్లో విస్తారంగా రిజర్వు ఫారెస్టు ఉంది. వాటిలో దుప్పి, జింక, అడవి పందులు, అడవి మేకలు, కుందేళ్లు తదితర వన్య ప్రాణులు నివాసముంటున్నాయి. ఉద్దానం ప్రాంతాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తున్నాయి. కొండల నుంచి ఆహారం, నీటి కోసం వచ్చే వన్యప్రాణులను వేటాడేందుకు కొంతమంది వేటగాళ్లు నాటు బాంబులు ఎర వేస్తున్నారు. ఆహారమని భావించి వీటిని కొరకగానే పేలి జంతువులు మృతి చెందుతున్నాయి. జిల్లాలో వన్యప్రాణుల వేట గుట్టుచప్పుడు కాకుండా సాగుతోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు నాటు తుపాకులు, మరికొందరు నాటుబాంబుల సాయంతో వన్యప్రాణులను వేటాడుతున్నారు. సారవకోట అటవీ సెక్షన్ పరిధిలో సరుబుజ్జిలి మండలం యరగాం- తెలుగుపెంట గ్రామాల మధ్య నలుగురు వ్యక్తులు వన్యప్రాణుల వేట కోసం నాటుబాంబులతో వెళుతుండగా అటవీ అధికారులు వారిని పట్టుకున్నారు. వారి నుంచి 19 నాటుబాంబులు, టార్చిలైట్లు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఓ ముఠా వన్యప్రాణులను వేటాడేందుకు వెళుతున్నారన్న సమాచారం ఆధారంగా అటవీ అధికారులు పట్టుకున్నారు. గత కొద్ది నెలలుగా వన్యప్రాణుల వేట సాగుతున్నా అటవీ అధికారులు నిఘా పెట్టడంలో విఫలమవుతున్నారు. ఎవరో సమాచారం ఇస్తే తప్ప దాడులు చేసే పరిస్థితి లేదు. ఎండలు ఎక్కువగా ఉండడంతో, కొండల్లో కార్చిచ్చు , నీటి వసతి లేకపోవడంతో వనాల నుంచి జనాల్లోకి వన్యప్రాణులు వస్తూ మృత్యువాత పడుతున్నాయి. కొందరు వేటగాళ్లు ఈ వన్యప్రాణులు ఏ వైపు నుంచి వస్తాయో ముందుగా తెలుసుకుని మరీ వేటాడుతున్నారు. గతనెలలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో రత్తకన్న గ్రామం వద్ద రెండు జింకలు మృత్యువాత పడ్డాయి. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాము, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సురేష్, సిబ్బంది మృతి చెందిన జింకను పరిశీలించారు. బెల్లుపడ వెటర్నరీ సిబ్బంది ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించి జింకను ఖననం చేశారు. అయితే కుక్కల దాడిలో మృతి చెందాయని అటవీ అధికారులు చెబుతుంటే వేటగాళ్ల దాడిలో గాయపడి మృతి చెందివుంటాయని పలువురు భావిస్తున్నారు.

## కన్నెత్తి చూడని అటవీ అధికారులు..

జిల్లాలో ఇటీవల వన్యప్రాణుల వేట ఎక్కువగా సాగుతోంది. దీనికితోడు కొందరు అడవిని నరికివేసి కలపను తరలించేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కలప తరలిపోతున్నా అటవీ శాఖలోని కొందరు అధికారులకు కాసులు ముడుతుండడంతో అటువైపుగా కన్నెత్తి చూడడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని టింబర్ డిపోలు, షా మిల్లుల్లో కలపను చూస్తే అడవిలో చెట్లు ఏ మేరకు మాయం అవుతున్నాయి. వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు, అటవీ అధికారుల సహకారం లేకుండా ఎలా తీసుకువస్తున్నారు అన్న అనుమానం కలుగకమానదు. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డులో ఓ టింబర్ డిపో నడుపుతున్న వ్యక్తికి చెందిన భవనంలో కొందరు అటవీ సిబ్బంది నివాసముంటున్నారు. ఆ డిపో యజమాని సిబ్బందికి సకల సదుపాయాలు కల్పిస్తున్నాడని భోగట్టా. ఇకనైనా అటవీ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి వన్యప్రాణుల ప్రాణాలు కాపాడేలా చర్యలు తీసుకోవాలని, కలప తరలిపోకుండా నిఘా పెట్టాల్సివుంది.

## నోరు జారాను.. క్షమించండి

**టీడీపీ సంతబొమ్మాళి మండల అధ్యక్షుడు జీరు భీమారావు**



**సంతబొమ్మాళి, ఏప్రిల్ 5 (వార్త):** మా గ్రామ విషయమై గ్రామస్తులు మధ్య జరిగిన డిస్కషన్‌లో ఆవేదనతో పొరపాటున ప్రభుత్వ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశానని క్షమించమని టీడీపీ సంతబొమ్మాళి మండల అధ్యక్షుడు జీరు భీమారావు కోరారు. శనివారం నౌపడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామానికి వచ్చే ఆదాయ వ్యయాలపై లెక్కలు తేల్చుకోవడానికి పోలీస్ స్టేషన్‌కు వచ్చామని అక్కడ పొరపాటున అనుచిత వ్యాఖ్యలు చేశానని, తనను క్షమించాలన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం

*** వామపక్ష, ప్రజా సంఘ నాయకులు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 5 (వార్త):** జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, వంశధార ప్రాజెక్టు పూర్తి చేయకుండా శ్రీకాకుళం జిల్లా ఎలా అభివృద్ధి చెందుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.మోహనరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాల్లో బిజెపి, టిడిపి కూటమి అధికారంలో ఉన్నదని వంశధార వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిషన్ మనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని దానిని కేంద్రం గజిట్ నోటిఫికేషన్ వేయించి నేరేడు వద్ద బ్యారేజ్ ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. నేరడి బ్యారేజీ నిర్మించకపోతే రిజర్వాయర్ కు నీరు రాక ఒక పెద్ద చెరువుగా మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వంశధార రిజర్వాయర్ ద్వారా చివర భూముల వరకు రెండు పంటలకు నీరు ఇస్తే జిల్లాకు సంవత్సరానికి 2000 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని తద్వారా ప్రజలు కొనుగోలు శక్తి పెరిగి అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వలసలు నివారించబడతాయన్నారు. సముద్ర తీర ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం ద్వారా అభివృద్ధి జరగదని, నదీ జలాలను వినియోగించడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని వారు అన్నారు. జిల్లాలో 6400 చెరువులుకు వంశధార నీటిని అనుసంధానం చేస్తే జిల్లా సస్యశ్యామలం అవుతుందని వారన్నారు. బ్యారేజీ ఆధునికరణకు 1500 కోట్లు అవసరం కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించలేదని వారు విమర్శించారు. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్టు ఆధునీకరణ, కాలువలు పునరుద్ధరణ కోసం కేటాయించిన నిధులు 12 కోట్లు బకాయి ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయావని వారు విమర్శించారు. ఇచ్చాపురానికి ముఖ్యమంత్రి వచ్చినప్పుడు బహుద నదిలో గ్రోయన్‌ల నిర్మాణం కోసం 21 కోట్లు ఇస్తున్నట్లుగా ప్రకటించిన హామీ నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 25న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెలమల రమణ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు పొందూరు చంద్రరావు, సీఐటీయూ నాయకులు యం.అల్లుసత్యం, నారాయణపురం కాలువ పోరాటకమిటీ నాయకులు అల్లు సూర్యనారాయణ, పౌర సంక్షేమ సంఘం నాయకులు యన్.గోవర్ధనరావు, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, శ్రీను, జనవిజ్ఞాన వేదిక నాయకులు కొత్తకోట అప్పారావు, ఎస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. పవిత్ర, డి.చందు, బి.హరీష్, రైతు సంఘం నాయకులు బాగతి.వాసుదేవరావు ,రామారావు వివిధ ప్రజాసంఘాల నాయకులు హరి, ఖగేష్ ,శిరీష, రాహుల్, గోవర్ధన్ పాల్గొన్నారు..



## సిక్కోలు ఉద్ధానం సేవా సమితి వితరణ

**మందస, ఏప్రిల్ 5(వార్త):** సిక్కోలు ఉద్ధానం సేవా సమితి వితరణ చూపింది. సమితి ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సహాయం ప్రమాద బాధిత కుటుంబానికి అందజేసింది. సూదికొండ గ్రామానికి చెందిన బుట్ట గంగాధర్, సరళ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. గంగాధర్ నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కా ఆడదు. ఒక చిన్న ఇల్లు తప్ప ఏమి లేదు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగాధర్ అక్కడికి అక్కడే మరణించగా, భార్య సరళకు కాలు, నడుము విరిగిపోయింది. ముగ్గురు కుమార్తెలు అనాదులవ్వడంతో సిక్కోలు ఉద్ధానం సేవా సమితి వితరణ చూపింది. స్పందించి సిక్కోలు ఉద్ధానం సేవా సమితి సభ్యులు కుమార్తెలకు బట్టలతో పాటు 10 వేల రూపాయలు అందించారు. కార్యమములో సేవా సమితి సభ్యులు తారక్, మిన్ను, గ్రామస్తులు పాల్గొన్నారు. ఎవరైనా ఆకలితో ఉన్నవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలనే ఆలోచన మీలో ఉంటే మాతో చేతులు కలపవలసిందిగా వారు కోరారు. 7207119285 అనే ఫోన్ నంబర్ కు సంప్రదించాలని సూచించారు. ఉద్ధానం సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మందస మండలం పెద్ద కేసుపురం గ్రామంలో 40 మంది స్కూల్ విద్యార్థులకు శ్రీకాకుళం జిల్లాలో పట్టిపీడిస్తున్న కిడ్నీ వ్యాధిపై అవగాహన కల్పించారు. కనీసం రోజుకు రెండు లేదా మూడు లీటర్లు నీరు తాగాలని చెప్పారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు తారక్, భాస్కర్, ఉపాధ్యాయులు సుధాకర్, మాధవరావు పాల్గొన్నారు.

## రామయ్య కళ్యాణానికి మందస ముస్తాబు

**మందస, ఏప్రిల్ 5(వార్త)** శ్రీరాముని కళ్యాణానికి మందస ముస్తాబవుతోంది. పట్టణంలోని శ్రీవాసుదేవపెరుమాళ్ ఆలయం సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారు. శ్రీవాసుదేవసేవాసమితి, ఆండాళ్లగోష్ఠి, రామానుజ యూత్ శాయశక్తులా శ్రీరాముని పట్టాభిషేకం విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. శనివారం నాటికి 34 మంది దాతలు స్వామివారి కళ్యాణానికి కైంకర్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కళ్యాణ ఘట్టం విజయవంతం చేయడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. స్వచ్ఛందంగా ఆలయంలో భక్తులు సేవలందిస్తున్నారు. ఉదయం 9గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభమవుతుందని, కళ్యాణ క్రతువులో భక్తులు పాల్గొని, తీర్థ ప్రసాదాలు, తదియారాధన స్వీకరించాలని శ్రీవాసుదేవసేవాసమితి కోరింది. అదే విధంగా మందస మండలంలోని పలు శ్రీరాముని ఆలయాలు, మంటపాలు కూడా రామయ్య కళ్యాణానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి.



# బాధిత కుటుంబానికి న్యాయం చేయండి



**పలాస, ఏప్రిల్ 5 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం, నువ్వలరేవు గ్రామానికి చెందిన అప్పటి సర్పంచ్ బైనపల్లి రఘు మృతి అంశంలో ఆయన కుటుంబీకులను పలు అనుమానాలున్నాయని శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ అన్నారు. ఈ అంశంపై ఈ కేసును పునర్విచారణ జరిపించాలని కోరుతూ కాశీబుగ్గ డీఎస్పీ వెంకట అప్పారావుకు టీడీపీ నాయకులతో కలసి శనివారం విజ్ఞప్తి చేశారు. ఇటీవల మృతుని కుటుంబీకులు ఎమ్మెల్యే శిరీషని కలుసుకుని తమ గోడును వెలిబుచ్చినట్టు చెప్పారు. 2024 ఏప్రిల్ 4న తమ గ్రామ సమస్యపై అప్పటి మంత్రి అప్పలరాజుతో చర్చించేందుకు ఆయన కార్యాలయానికి వెళ్లి మాట్లాడారని, ఈక్రమంలో ఇరువురి మధ్య అభిప్రాయబేధాలు వచ్చి అప్పటి మంత్రితో రఘు విభేదించారని డీఎస్పీకి వివరించారు. అనంతర పరిణామాల నేపథ్యంలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో రఘు శవమై కనిపించాడని, కుటుంబీకులు పలు అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని అప్పలరాజు పోలీసులను మభ్య పెట్టి కేసును నీరుగార్చేశారని ఆరోపించారు. రఘు మృతిపై గతంలో పలుమార్లు పోలీసులను సంప్రదించినప్పటికీ న్యాయం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ప్రస్తుత ఎమ్మెల్యే శిరీష ద్వారా తమకు న్యాయం జరుగుతుందని వచ్చారని, ఈ కేసును పునర్విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరినట్టు చెప్పారు. నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ఎదుట బహిర్గతం చేయాలని విఠల్ కోరారు. ఆయనతో పాటు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కుత్తుం లక్ష్మణ్ కుమార్, పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు సూరాడ మోహనరావు, తదితరులున్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

*** మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తా * రూ.16 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన * పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, ఏప్రిల్ 5 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తానని, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస 27వ వార్డు పరిధిలో ఉల్లాసపేటలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయం నుంచి నీలమణి దుర్గా అమ్మవారి గుడి వరకు రూ.16 లక్షల వ్యయం నిర్మించనున్న సిసి రోడ్డుకు శనివారం శంకుస్థావన చేశారు. వార్డు పరిధిలో రామ లక్ష్మణ కాలనీలో రూ. 5 లక్షలు వ్యయంతో నిర్మించిన పవర్ బోరును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకొని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీని అభివృది పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలు రహదార్లు, కాలువలకు నిర్మించి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. గతంలో పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేవారు కాదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారు చేసిన పనులకు బిల్లులు సకాలంలో అందించడంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రామ లక్ష్మణ కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గుర్తించి పవర్ బోరు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కమీషనర్ ఎన్.రామారావు, వార్డు కౌన్సిలర్ గురిటి సూర్యనారాయణ, టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, మల్లా శ్రీనివాసరావు, కొండె నర్సింహులు, కొరికాన శంకర్, కృష్ణ నాయక్, అంబటి క్రిష్ణమూర్తి, కొవ్వూరు సురేష్, డిఇ కనకరాజు, కాంట్రాక్టర్లు మూల క్రిష్ణారావు, దామోధరరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయసాధనకు కృషి చేయాలి

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ సంత మైదానం ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి, దళిత నాయకులతో కలసి ఎమ్మెల్యే గౌతు శిరీష పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మరువలేదన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, డొక్కారి శంకర్, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, మల్లా శ్రీనివాసరావు, గాలి క్రిష్ణారావు, కొండె నర్సింహులు, కొరికాన శంకర్, అంబటి క్రిష్ణమూర్తి, కొవ్వూరు సురేష్, దళిత నాయకులు ఉర్లాన అప్పలరాజు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## జలజీవన్ మిషన్ త్వరితంగా పూర్తి చేయాలి

జలజీవన్ మిషన్ పనులను త్వరితంగా పూర్తి చేసి, ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ద్వారా తాగునీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇషాన్ బాషాకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళంలోని ఆర్ డబ్ల్యూ ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీష అధికారులను శనివారం కలిశారు. పలాస నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కేవలం 19 పంచాయితీల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయని, ఆ సమయంలో పనులు సక్రమంగా సాగలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తోందని, మిగిలిన గ్రామాల్లో కూడా పనులు పూర్తి చేసి తాగునీటిని అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గుత్తేదారులతో మాట్లాడి పైప్లైన్ పనులను వేగవంతం చేసి వేసవి ఎద్దడిని అధిగమించేందుకు తాగునీటిని అందించాలని వారిని కోరారు. డీఈ సూర్యనారాయణ, జలజీవన్ ప్రాజెక్టు మెషిన్ డీఈ ఆశాలతను కలిసి సమస్యను వివరించారు. ఈమెతోపాటు ఆంధ్ర ప్రదేశ్ ప్రమోషన్ ట్రేడ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, టిడిపి సీనియర్ నాయకులు పీరుకట్ల విఠల్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నీటిని వృథా చేయకండి

**పలాస, ఏప్రిల్ 5 (వార్త):** చుక్కనీరు కూడా వృథా చేయకూడదని 18 వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు. శనివారం తిలక్ నగర్ ప్రజల తాగు నీటి ఎద్దడిని గుర్తించి వాటర్ ట్యాంక్‌ల ద్వారా తాగునీరు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు తాగునీరు కోసం అల్లాడిపోతారని, ఇందుకు ప్రజలంతా ఇబ్బంది పడకుండా ఉండేందుకు ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నడిపేనా రామారావు, వార్డ్ పెద్దలు పిన్నింటి కాళీ, ఆర్కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*** అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాంస్య విగ్రహం ఆవిష్కరణ * ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చే దిశగా చర్యలు * కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు * దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 5(వార్త):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతావాది డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముందుగా అరసవిల్లి మిల్లు జంక్షన్ కూడలిలో కాస్య విగ్రహాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్





మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశానికీ ఉప ప్రధానిగా విలువైన సేవలు అందించారన్నారు. రక్షణ శాఖకు మంత్రిగా కీలకమైనా నిర్ణయాలు తీసున్నారన్నారు. దేశం కోసం సమాజం కోసం ఏమైనా చేయడానికి తనకి విద్య అవసరం అని గుర్తించిన మహనీయుడని చెప్పారు. బీసీలను గుండెల్లో పెట్టుకొని పరిపాలించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళంలో పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ కాంస్య ఆవిష్కరించడం చాలా సంతోషం కలిగిస్తుందన్నారు. ఈనెల 11న బీసీ భవనం ప్రారంభం కానుందన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం బీసీలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందిస్తుందన్నారు. శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బిసి లకు పెద్ద పీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, దళిత నాయకులు బోసు మన్మధరావు, ఎన్. చిన్నరావు, రాంగోపాల్, రమణ మాదిగ, కంఠ వేణు, గోర సురేష్, బోనేల అప్పారావు, రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, మున్సిపల్ కార్పొరేషన్ డివివి ఎస్ ప్రసాద్ రావు , శ్రీకాకుళం తాసిల్దార్ గణపతి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, అరవల రవేంద్ర, దళిత నాయుకులు తైక్వాండో శ్రీను, కల్లేపల్లి రాం గోపాల్, ఎస్వీ రమణ మాదిగ, బోసు మన్మధరావు, బోనాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### పిల్లల భవిష్యత్ నిర్దేశించేది విద్య

పిల్లల భవిష్యత్ నిర్దేశించేది విద్య అని కేంద్ర పౌర విమానాయాన శాఖా మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జిల్లా కేంద్రంలో భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ భావనం ప్రాంగణంలో శనివారం పాఠశాల విద్యా శాఖ, సమగ్ర శిక్షా అధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఉపకరణాలు, కేంద్రం పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావుతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రణాళికతో చదివితే ఉన్నత అవకాశాలు

**పలాస, ఏప్రిల్5 (వార్త):** విద్యార్థులు మంచి ప్రణాళికతో చదివితే ఉన్నత అవకాశాలు పొందవచ్చని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె వెంకటలక్ష్మి అన్నారు. శనివారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ చెందిన సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ జెఎస్‌వి కీర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గుర్తింపు పొందిన సంస్థల నుండి సర్టిఫికెట్ కోర్సులు చేయడం ద్వారా, డిగ్రీ కోర్సులను చేయడం ద్వారా సాఫ్ట్వేర్ ఉద్యోగాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి రావు, డాక్టర్ పి.మధు, ఐక్యు ఏసికోఆర్డినేటర్ పి వెంకటరమణ, ఎన్ఏఏసి కోఆర్డినేటర్ శ్రీనివాస పట్నాయక్, బీ నరసింహులు, లైబ్రేరియన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన

**సరుబుజ్జిలి, ఏప్రిల్ 5 (వార్త):** తెలికిపెంట పంచాయతీ ఎల్పీఎం అగ్రహారంలో నూతనంగా రహదారి నిర్మాణానికి శనివారం సర్పంచ్ ప్రతినిధి నంది వాడ గోవిందరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మాలిక సదుపాయాలు కల్పన జరుగుతుందన్నారు. తెలికిపెంట పంచాయతీ రాష్ట్రంలో ఆదర్శం పంచాయతీగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అప్పన్న, రమణ, వెంకటరమణ, అప్పారావు, మన్మధరావు, గోవిందరావు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో నూతన బోరు

**కొత్తూరు, ఏప్రిల్ 5 (వార్త):** కొత్తూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెండు, మూడు రోజులు వైద్యం కోసం ఉన్నటువంటి రోగులకు వారి స్నాన పానాలకు నీరు లేక ఇబ్బందులు పడుతుండటంతో ఇటీవల జరిగిన హాస్పిటల్ కమిటీ సమావేశానికి వచ్చిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు దృష్టికి హాస్పిటల్ లో ఉన్నటువంటి రోగులతో పాటు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి బోరు మంజూరు చేశారు. దీంతో శనివారం హాస్పిటల్ ఆవరణలో నూతన బోరు పనులను సర్పంచ్ పడాల కృష్ణవేణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకుడు మాతల గాంధీ, ముగితి కృష్ణ, సీహెచ్ రాము, పాలవలస గోవింద, టీడీపీ యువ నాయకుడు పడాల ప్రదీప్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో అవగాహనా సదస్సు

**మందస, ఏప్రిల్ 5(వార్త):** వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ఇటీవల విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు విద్యాలయాన్ని సందర్శిస్తునే ఉన్నారు. దీనిలో భాగంగా కాశీబుగ్గ రూరల్ సీఐ పి.తిరుపతిరావు, మందస ఎస్ఐ కె. కృష్ణప్రసాద్ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. సంకల్పం పేరుతో విద్యార్థినులను చైతన్యపరిచారు. సీఐ మాట్లాడుతూ చక్కగా చదువుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల, అంకితభావం ఉంటే తప్పక ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వారికి ధైర్యమిచ్చారు. చెడు వ్యసనాలను గురికావద్దని, దీంతో జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు మీపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా వమ్ము చేయవద్దని కోరారు. అనంతరం విద్యాలయంలో సెక్యూరిటీ, సీసీటీవీలు పనితీరుపై తనిఖీ చేశారు. పాఠశాల పరిస్థితులపై ఉపాధ్యాయినిలతో చర్చించారు. చక్కగా పని చేసి, విద్యార్థినిలను మంచిదారిలో పయనించేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మందస పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతినికేతన్‌లో శ్రీరామ నవమి వేడుకలు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 (వార్త):** శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి ముందస్తు వేడుకలు నిర్వహించారు. శ్రీరాముడు చిత్రపటానికి పూజలు చేశారు. విద్యార్థిని విద్యార్థులు వేసిన రామాయణం నాటిక, కోలాటం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థిని విద్యార్థులు వేసిన వివిధ పాత్రల అలంకరణ ఎంతో ఆకట్టుకుంది. పాత్రల అలంకరణకు స్కూల్ సెక్రటరీ డి.ఇందిరా రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శంకర్, శ్రీధర్, రవి, రోజా, యశోద, జయలక్ష్మి, మీనా, పార్వతి, ప్రమీల, సరోజ పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన బస్సు

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 5 (వార్త):** జాతీయ రహదారిపై ఒక ప్రైవేట్ బస్సు లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో ఒడిస్సాలో చదువుతున్న ఒక విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. భీమవరం నుంచి చేపల లోడుతో ఒడిస్సా వైపు వెళ్తున్న లారీని ఒక ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం, డ్రైవర్ కూర్చున్న వైపు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎక్కువగా గాయాలయ్యాయి. ఇదే బస్సులో ఒడిస్సాలో గోలంత్రలో గల చైతన్య స్కూల్‌కి చెందిన విద్యార్థి కొంతాల తరుష్ తోపాటు బస్‌లో ఉన్న ప్యాసింజర్ కృష్ణారావుకి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉత్తమ సేవలు అందించండి

**మందస, ఏప్రిల్ 5(వార్త):** ప్రభుత్వ వైద్యులు మంచి మనసుతో ఉత్తమ సేవలు అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పిలుపునిచ్చారు.హరిపురంలో గల ప్రభుత్వ సామాజిక హెల్త్ కేంద్రంలో జరిగిన సమావేశంలో గౌతు శిరీష మాట్లాడుతూ ప్రజలకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించి, మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధి మాజీ కమిటీ చైర్మన్ పుల్ల వాసుదేవు ఎమ్మెల్యే శిరీష దృష్టికి తాగునీటి సమస్యతో పాటు అత్య వసరాల్లో క్షతగాత్రులకు సేవలు అందించేందుకు నైట్ డ్యూటీ డాక్టర్లను నియమించాలని, ఆక్సిజన్ సిలిండర్లు కొరత లేకుండా చూడా లని, శానిటైజేషన్ పరిసరాల పరిశుభ్రత ఉంచే విధంగా చూడాల న్నారు. టీబీ వ్యాధి గుర్తించేందుకు టెక్నీషియన్లు నియమించాలని కోరారు. ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా గౌతు శిరీష, కమిటీ మెం బర్లు ఏర్పుల జోగారావు, సాలిన భీమారావు, మల్లేన సుశీల ఎన్నిక య్యారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉప్పాడ స్వరాజ్యలక్ష్మి, వైద్యులు జోగినాయుడు, ఐశ్వర్య, షణ్ముఖరాజు జ్ఞానేశ్వరి, టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, రట్టి లింగరాజు, బైరిశెట్టి గున్నయ్య, కొత్ర ఆనందరావు, ముడిమించి నవీన్ కుమార్, కె.వెంకట రావు, టి.సోమేష్, కె.తులసి, చౌదరి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## 'సూర్యోదయ' వైద్య శిబిరం విజయవంతం

మందస, ఏప్రిల్ 5(వార్త): మందస పట్టణంలోని అగ్నిగంగా వారి సూర్యోదయ స్కూల్ ఆవరణంలో జెమ్స్ ఆసుపత్రి, ఉద్దానం బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం కాగా, ఎంఈఓ ఎం.లక్ష్మణరావు ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, అప్తమాలజీ తదితర స్పెషలిస్ట్ వైద్యులు సేవలు అందించారు. ఈసీజీ, షుగర్, బీపీ తదితర పరీక్షలు ఉచితంగా చేసి ఉచితంగా మందులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ మోణంగి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, జెమ్స్ హాస్పిటల్ (రాగోలు) మేనేజర్ రాపాక తిరుపతిరావు, మిత్ర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీకాకుళం జిల్లాకు పిడుగుల ముప్పు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 5 (వార్త):** ప్రస్తుతం తుఫాను ప్రభావం లేనప్పటికీ, జిల్లాలో పిడుగులు పడే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచనల మేరకు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీని ప్రభావంగా పిడుగులు పడే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగుల సెలవులు తక్షణమే రద్దు చేస్తూ, వారు తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. వచ్చే 48 గంటల పాటు జిల్లా కలెక్టరేట్‌లో 08942 20557 నెంబర్ తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని వెల్లడించారు. అవసరమైతే ప్రజలు కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రత్యేకించి సోంపేట మండలంలో వర్షపు తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, మత్స్యకారులు రాబోయే రెండు రోజులపాటు సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. పిడుగుల సమయంలో చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని, రైతులు, కూలీలు, పశువుల కాపరులు సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచించిందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అవసరమైతే జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కిడ్నీ ఆసుపత్రిలో ఉద్యోగాలకు దరఖాస్తుల వెల్లువ

**పలాస, ఏప్రిల్ 5 (వార్త):** శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ పరిశోధనా కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ విధానంలో తాత్కాలిక ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ఈ మేరకు ఆసుపత్రి అదనపు డైరెక్టర్ అలు పద్మజా ఒక ప్రకటనలో తెలియజేసిన వివరాల ప్రకారం, ఈనెల6వ తేదీతో దరఖాస్తుల స్వీకరణకు గడువు ముగియనున్న నేపథ్యంలో ఇప్పటివరకు మొత్తం 264 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ దరఖాస్తుల్లో జనరల్ డ్యూటీ అటెండెంట్స్ పోస్టులకు 81 మంది, సి-ఆర్మ్ టెక్నీషియన్ పదవులకు 16 మంది, డయాలసిస్ టెక్నీషియన్ పోస్టులకు 26 మంది, రిసెప్షన్ కమ్ రిజిస్ట్రేషన్ క్లర్క్ ఉద్యోగానికి అత్యధికంగా 96 మంది, సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగానికి 45 మంది దరఖాస్తు చేసినట్లు ఆమె వివరించారు. ఇంకా దరఖాస్తు చేయని అర్హత కలిగిన అభ్యర్థులు, ఆదివారం (ఏప్రిల్ 6) ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల మధ్య ఆసుపత్రి అదనపు డైరెక్టర్ కార్యాలయంలో తమ దరఖాస్తులను స్వయంగా సమర్పించాలని అలు పద్మజ సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



* బగ్గు సరోజినీదేవి ఆసుపత్రికి ఎన్ఏబీహెచ్ గుర్తింపు * జాతీయ స్థాయి ప్రమాణాలతో వైద్య సేవలు అందుతున్నాయని కితాబు * 357 అంశాలపై పైగా పరిశీలన, గుర్తింపు * 9 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్నారని కితాబు * 12 డయాగ్నోస్టిక్ సర్వీసెస్‌కు గుర్తింపు * డాక్టర్ బగ్గు శ్రీనివాస్ వైద్యసేవలు ప్రత్యేకమంటూ ప్రశంసల జల్లు * పేద, మధ్య తరగతి రోగులకు తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యం * దశాబ్దాలుగా పేదల సేవలో తరిస్తున్న బీఎస్‌డీ * ఎంతో మందికి ఉచితంగా వైద్యసేవలు.. ఫీజుల్లో భారీగా రాయితీలు * వందల కొద్దీ వైద్య శిబిరాల నిర్వహణ * ఆసుపత్రి తరపున విశేష సేవలు.. దీనజన సేవలో తరిస్తున్న యాజమాన్యం * విపత్తుల సమయంలో కలెక్టర్ ఫండ్, రెడ్‌క్రాస్‌కు వితరణ * ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావడం ఆనందంగా ఉంది: డాక్టర్ బగ్గు శ్రీనివాస్ * మరింత మెరుగైన, నాణ్యమైన, జాతీయ స్థాయి వైద్య సేవలు అందిస్తామని వెల్లడి

# బీఎస్‌డీలో వైద్యం.. ఎన్ఏబీహెచ్ ప్రమాణాలతో!

**శ్రీకాకుళం, ఏప్రిల్ 4 (వార్త):** వైద్య రంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. సిక్కోలు వైద్యానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. బగ్గు సరోజినీ దేవి ఆసుపత్రికి ఎన్ఏబీహెచ్ గుర్తింపు దక్కింది. ఎన్ఏబీహెచ్ అంటే నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్. ఇది భారతదేశంలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) కింద నమోద్కైన ఒక స్వయం ప్రతిపత్తి సంస్థ. ఇది ప్రజల ఆరోగ్య సంర క్షణ, సౌకర్యాల నాణ్యత, అక్రిడిటేషన్ కోసం ప్రమాణా లను నిర్దేశిస్తుంది. మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పనిచేస్తుంది. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తే గానీ.. ఎన్ఏబీహెచ్ సంతృప్తి చెందదు. గుర్తింపు ఇవ్వదు. అలాంటిది రెండు దశాబ్దాలుగా దీనజన సేవలో తరిస్తూ.. అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న బీఎస్‌డీకి గుర్తింపునిచ్చింది. మొత్తం 357కు పైగా అంశాలను పరిశీలించి.. వాటి నాణ్యత పరిశీలన అనంతరం గుర్తింపునిచ్చింది. దీంతో శ్రీకాకుళం వాసులకు జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన వైద్యం అందుతుందని చెప్పటం అతిశయోక్తి కాదు. బీఎస్‌డీలో 9 సూపర్‌స్పెషాలిటీ విభాగాలతో పాటు, 12 డయాగ్నోస్టిక్స్ సేవలకు ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించింది. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో తొలిసారిగా ఈ గుర్తింపు పొందిన ఏకైక ఆసుపత్రిగా బీఎస్‌డీ అవతరించింది. దీనిపై జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వైద్యరంగం మరింత పురోగమిస్తుందని వైద్యనిపుణులు భావిస్తున్నారు. డాక్టర్ బగ్గు శ్రీనివాస్ లాంటి అత్యుత్తమ వైద్యనిపుణుడి ఆసుపత్రికి ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావటం ఆనందకరమని వ్యాఖ్యానిస్తున్నారు.

## ఏమిటీ ఎన్ఏబీహెచ్..

ఎన్ఏబీహెచ్ అంటే..నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్. ఇది భారతదేశంలో క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) కింద నమోద్కైన ఒక స్వయం ప్రతిపత్తి సంస్థ. ఇది ప్రజల ఆరోగ్య సంరక్షణ, సౌకర్యాల నాణ్యత, అక్రిడిటేషన్ కోసం ప్రమాణాలను నిర్దేశిస్తుంది.. నిర్వహిస్తుంది. మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా పనిచేస్తుంది. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు (ఆసుపత్రులు) క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరిధిలో నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాయా.. లేదా అని నిర్ధారిస్తాయి. అలాగే ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచటం దీని లక్ష్యం. అంతిమంగా రోగులకు, ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు విశేషమైన ప్రయోజనాలు చేకూరుస్తుందని చెప్పటం అతిశయోక్తికాదు.

ఎన్ఏబీహెచ్ అనేది ఆసుపత్రులు, వైద్యకేంద్రాలు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాలతో సహా వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థలకు అక్రిడిటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తుంది.

ఎన్ఏబీహెచ్ అక్రిడిటేషన్ అనేది నిర్దిష్ట నాణ్యతా ప్రమాణాలను పాటించే ఆరోగ్య సంరక్షణ సంస్థలకు ఇచ్చే ధృవీకరణ. ఇది ఆరోగ్య సంరక్షణ సేవలలో రాణించడానికి నిబద్ధతను సూచిస్తుంది.

ఎన్ఏబీహెచ్ అనేది క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) యొక్క ఒక రాజ్యాంగ బోర్డు. ఇది పరిశ్రమ,అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం కింద ఒక స్వయంప్రతిపత్తి సంస్థ.

ఎన్ఏబీహెచ్ పరిధిలో నాణ్యత ప్రమోషన్, విద్య, నాణ్యత, రోగి భద్రత కోసం శిక్షణకు సంబంధించిన గుర్తింపులు ఉన్నాయి.

అక్రిడిటేషన్ అన్ని వాటాదారులకు, ముఖ్యంగా రోగులకు, అధిక నాణ్యత, సురక్షితమైన వైద్య సేవలను అందజేయడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుంది.

## బీఎస్‌డీ ప్రత్యేకతలు..

శ్రీకాకుళం నగరంలో బగ్గు సరోజినీ దేవీ ఆసుపత్రి పేరెన్నికగన్నది. డాక్టర్ బగ్గు శ్రీనివాస్ సారథ్యంలో స్పెషలిస్ట్ వైద్యులు.. మెరుగైన వైద్యసేవలు ఇక్కడ సేవలందిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే.. ప్రజాసేవలో దశాబ్దాల పాటు తరించిన బగ్గు కుటుంబం సామాజిక దృక్పథంతో ఏర్పాటు చేసింది ఈ ఆసుపత్రి. నిరుపేదలు, సామాన్యులకు తక్కువ ఖర్చుతో ఈ ఆసుపత్రి సేవలందిస్తోందని చెప్పటం అతిశయోక్తి కాదు. చాలా మంది రోగులు ఆసుపత్రికి వచ్చి.. ఫీజులు కట్టలేని సందర్భాల్లో వారికి అండగా నిలుస్తూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తుంటారు డాక్టర్ శ్రీనివాస్. అందుకే ఈ ఆసుపత్రికి ఎక్కువగా పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా వస్తుంటారు. తాజాగా ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావడంతో మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని డాక్టర్ శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

## గతంలోనూ..

వాస్తవానికి శ్రీకాకుళం జిల్లాలో ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందిన మొట్టమొదటి ఏకైక ఆసుపత్రి బీఎస్‌డీ. జిల్లాకు సంబంధించి 2017లోనే ఎన్ఏబీహెచ్ ఎంట్రీ లెవల్‌లో గుర్తింపు పొందింది. ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావాలంటే..మొత్తం 357పైగా అంశాలను పరిశీలిస్తారు. వాటన్నింటిలోనూ..నాణ్యతా ప్రమాణాలు ఉంటేనే ఎన్ఏబీహెచ్ గుర్తింపు ఇస్తుంది. అన్ని విభాగాల్లోనూ జాతీయ స్థాయి ప్రమాణాలు కనిపించాలి.

## సూపర్ స్పెషాలిటీ విభాగాలు ఇలా..

బీఎస్‌డీలో ఎన్ఏబీహెచ్ నుంచి విభాగాలు ఇలా ఉన్నాయి. జనరల్ సర్జరీ, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, ఎనస్థీషియా, జనరల్ మెడసిన్, గైనకాలజీ అండ్ ఓబీజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టీ విభాగాలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. అలాగే..డయాగ్నోస్టిక్స్ విభాగంలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, అల్ట్రా సౌండ్, ఎక్స్‌రే, ఈసీజీ, ఈఈజీ అండ్ ఈఎన్ఎంజీ, ఈకో, క్లినికల్ బయో కెమిస్ట్రీ, క్లినికల్ పాథాలజీ, హెమటాలజీ, ఫిజియోథెరపీ, రీ హేబిలిటేషన్ విభాగాలకు ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించింది. దీంతో శ్రీకాకుళం నగర, జిల్లా వాసులకు బగ్గు సరోజినీదేవి ఆసుపత్రి ద్వారా మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు మార్గం సుగమమైందని వైద్య నిపుణులు భావిస్తున్నారు.

## రెండు దశాబ్దాల కల: డాక్టర్ శ్రీనివాస్



ఆసుపత్రికి ఎన్ఏబీహెచ్ గుర్తింపు రావడంపై బీఎస్‌డీ ఆసుపత్రి అధినేత డాక్టర్ బగ్గు.శ్రీనివాస్‌ను సంప్రదించారు. ఆసుపత్రికి జాతీయ స్థాయి గుర్తింపు రావడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల కల నెరవేరిందన్నారు. వాస్తవానికి 2017లోనే ఎన్ఏబీహెచ్ ఎంట్రీలెవల్‌కు అర్హత సాధించిన ఏకైన ఆసుపత్రి బీఎస్‌డీ అని చెప్పారు. తమ కుటుంబం ప్రజాసేవకే అంకితమైందని, తండ్రి, నాయనమ్మ ఎమ్మెల్యేలుగా పనిచేశారని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే ఆసుపత్రి పెట్టి..పేద ప్రజలకు సేవలందిస్తున్నామన్నారు. ఎన్ఏబీహెచ్ గుర్తింపుతో మరింత అద్భుతమైన, మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందిస్తామని చెప్పారు.

బగ్గు సరోజినీ దేవి హాస్పిటల్
Baggu Sarojini Devi HOSPITAL
అత్యుత్తమ వైద్య ప్రమాణాలకు భరోసా
PARALYSIS STROKE UNIT
TRAUMA CARE
CT SCAN
16 Ch. MRI SCAN






HIGH RISK PREGNANCY CARE
LAPAROSCOPIC SURGERIES
HYSTEROSCOPIC SURGERIES
న్యూరాలజీ వైద్య సేవలలో అగ్రగామి
INFFERTILITY & IVF
న్యూరాలజి | జనరల్ & ఎమర్జెన్సీ మెడిసిన్ | ఆర్థోపెడిక్స్ & ట్రామా
గైనకాలజి & లేప్రోస్కోపిక్ సర్జరి | జనరల్ సర్జరి | న్యూరోసర్జరి | పల్మనాలజి
Network Hospital For All Insurance Companies, TPAs, EHS & Aarogyasri
Ph : 08942 - 279896, 279833
illisupuram, Srikakulam
www.bsdhospitals.com
Cell: 9490904141

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546